# దేవుడు తన ప్రజలను బానిసత్వం నుండి విడుదల చేశాడు

ఈ పాఠం చదవక ముందు P2a1 పాఠం చదవండి.

పిల్లలకు బోధించేవారు P2b1 మరియు P2b2 పాఠాలు చదవాలి.

## 1. నిర్గమ కాండం బోధించదానికి ప్రార్థన మరియు దేవుని వాక్యంతో సిద్ధపడండి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా, ఫరో మరియు అతని సైన్యం నుండి నీ ప్రజలను విడిపించడానికి నీవు మోషేను వాడుకొన్నప్పుడు మోషే కనపర్చిన ధైర్యం, విశ్వాసం మరియు విధేయత మాకు కూడ దయచేయి. ఈ రోజుల్లో కూడా నీవు గొప్ప అద్భుతకార్యాలు చేయాలని అన్ని దేశాలను నీ రాజ్యంలో చేర్చి యేసు నామంలో అందరి జీవితాలను స్వస్థపర్చి, రూపాంతరం చెందించాలని మేం కోరుతున్నాము.

**నిర్గమకాండం మొదటి అధ్యాయం చదవండి :** ఒక పెద్ద రాజు మగశిశువులందరినీ ఎందుకు సంహరించాడో తెలుసుకొండి. యేసు జన్మించినప్పుడు జరిగిన సంఘటనలతో వాటిని పోల్చండి. (మత్తయి 2:13–16)


**నిర్గమకాండం 2:1–10**లో బాల మోషేను ఎవరు రక్షించారో చూడండి.

**నిర్గమకాండం 2:11–15**లో మోషే మిద్యానుకు ఎందుకు పారిపోయాడో, అక్కడ ఏం జరిగిందో చూడండి.

**నిర్గమకాండం 3వ అధ్యాయంలో** మండుతున్న పొద ద్వారా మాట్లాడుతూ దేవుడు మోషేకు ఏం చెప్పాడో చూడండి.



**నిర్గమకాండం 5వ అధ్యాయంలో** మోషేకు రాజైన ఫరోకు మరియు మోషేకు అతని ప్రజలకు మధ్య జరిగిన పోరాటం చూడండి.




**నిర్గమకాండం 6-11 అధ్యాయాలలో** ఫరో దేవుని ప్రజలను వెళ్ళనివ్వడానికి దేవుడు ఐగుప్తీయుల మీదికి పంపించిన పది తెగుళ్ళను గూర్చి చూడండి. వాటన్నింటిలో చివరి తెగులు ఎంత భయంకరమైందో చూడండి.

**నిర్గమకాండం 12వ అధ్యాయంలో** దేవుడేర్పర్చిన పండుగ ఏమిటో, దేవుని ప్రజలు తమ ద్వార బంధాల మీద రక్తాన్ని ఎందుకు ప్రోక్షించారో చూడండి.

**మత్తయి 16:17-28లో** యేసు ప్రభు సంస్కారం ప్రారంభించినప్పుడు ఏ పండుగనాచరించాడు?


**నిర్గమకాండం 14వ అధ్యాయంలో** దేవుని ప్రజలు ఐగుప్తు సైన్యం నుండి ఏవిధంగా తప్పించుకొన్నారో చూడండి.

పాత నిబంధనలో జరిగిన అత్యంత గొప్ప అద్భుతమేమిటంటే ఇశ్రాయేలీయులు మరణించకుండా ఉండడానికి దేవుడు ఎర్ర సముద్రంలో ఆరిన నేల మీద దారిని ఏర్పరచి వారిని బయటకు నడిపించడం. క్రీస్తు జన్మించడానికి 1500 సంవత్సరాల ముందు జరిగిన ఈ సంఘటనలో దేవుడు పాత నిబంధనను ఆధారం చేసుకొన్నాడు.



ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నైలునది డెల్టా ప్రాంతాన్ని వదిలి, ఎర్ర సముద్రాన్ని దాటి సీనాయి పర్వత ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ దేవుడు మోషేకు ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. కొంతమంది సీనాయి పర్వతం పటంలో 1వ స్థానంలో ఉన్నట్టు చెప్పినా 2వ స్థానంలో శిథిలమైన పాత్రలు మరియు నగలు దొరికాయి. అంటే అక్కడ పెద్ద జనసమూహం బస చేసిందని అర్థమౌతుంది.

*క్రింద ఇవ్వబడిన పటంలో ఇశ్రాయేలీయులు ప్రయాణించిన మార్గమేమిటో చూడండి.*




**నిర్గమకాండం 16వ అధ్యాయంలో** ప్రజలెందుకు సణిగారో, వారు తినడానికి దేవుడిచ్చిన రెండు పదార్థాలేమిటో చూడండి.

**నిర్గమకాండం 17:1–13** చదివి, క్రింది విషయాలు కనుగొనండి.

- ప్రజలు పదేపదే ఫిర్యాదులెందుకు చేశారు? దేవుడు వారికి ఏమనుగ్రహించాడు?
- అహరోను మరియు హూరు మోషే చేతులనెందుకు ఎత్తి పట్టుకోవల్సి వచ్చింది?

**నిర్గమకాండం 18వ అధ్యాయంలో** మోషే ప్రజలనే విధంగా ఒక పద్ధతి ప్రకారం నడిపించాడో చూడండి.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన కార్యక్రమాలను సిద్ధపర్చుకొండి.**

- సమర్థులైన కాపరుల పేర్లను ప్రతిపాదించడంలో ఇత్రో సలహాలను అన్వయించి క్రొత్త సహవాసాలను మరియు బృందాలను ప్రారంభించండి.
- ఈ అధ్యయనాన్ని తమ సహవాసాలకు బోధించడానికి క్రొత్త కాపరులకు శిక్షణ నివ్వండి.
- అవసరతలో ఉన్నవారిని, అనారోగ్యంగా ఉన్నవారిని దర్శించి వారికి తగిన సలహాలనిచ్చి వారి కొరకు ప్రార్థించమని ఈ నాయకులను కోరండి.

**3. మీ జతపనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రజల అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఈ పాఠం మొదటి భాగంలో మీరు అధ్యయనం చేసిన వివిధ సంఘటనలను తిరిగి వివరించండి లేదా నాటికగా ప్రదర్శించండి.


యూదులు తమ ద్వార బంధాల మీద రక్తాన్ని ఎందుకు ప్రోక్షించారో వివరించండి పస్కా పండుగకు ప్రభురాత్రి భోజనానికి గల పోలిక ఏమిటో వివరించండి.

దుష్టరాజైన ఫరో బైబిల్‌లో చిత్రించబడిన సాతాను రూపమని చెప్పండి.

- సాతాను వలె ఫరో కూడా చాలా శక్తి గలవాడు. ప్రజలను తన బానిసలుగా, తన దాస్యంలో ఉంచుకొని పీడించాడు.
- ఇశ్రాయేలీయులను దేవుడు ఫరో నుండి మరియు అతని గొప్ప సైన్యం చేతిలోనుండి విడిపించినట్టుగా యేసు సాతాను మరియు వాని సైన్యమైన దురాత్మల నుండి మానవులను విడిపిస్తాడు.
- పాపం నుండి దుష్టశక్తులనుండి క్రీస్తు విడుదల చేయవల్సిన ప్రజలను గూర్చి ప్రార్థించండి.
- పిల్లలు తాము సిద్ధం చేసుకొన్న అంశాలను ప్రదర్శించేలా చూడండి.
- **ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి నిర్గమ 12:3 చదివి వివరించండి.
- పస్కా పండుగను ఆచరించడానికి ఇశ్రాయేలీయులు గొఱ్ఱెపిల్లను వధించి తిన్నారు.
- దేవుని దూత ఐగుప్తులో సంచరిస్తూ ప్రతి ఇంటిలో జ్యేష్ఠ సంతానాన్ని సంహరించెను కాని ఎవరి ఇంటి ద్వార బంధాలపై రక్తం పూయబడి ఉందో ఆ ఇంటి వారిని ఏమీ చేయకుండ దాటి వెళ్ళెను.



- ఈ లోకమంతటి పాపాలను తీసివేయగల దేవుని గొర్రెపిల్ల యేసు.
- యేసు ఈ లోకానికి వచ్చి మరణించాడు గనుక ప్రభురాత్రి భోజనం ఆచరించడమే మన పస్కా పండుగ.



యేసు యొక్క త్యాగపూరిత మరణాన్ని జ్ఞాపకం చేసుకొని కృతజ్ఞతా పూర్వకంగా జీవించడానికి ప్రభురాత్రి భోజనం వారికి ఏ విధంగా సహాయపడిందో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా చేరి ఒకరికొరకొకరు ప్రార్థించాలి మరియు సాతాను బంధకాలలో ఉన్న వారు విడుదల పొందడానికి తామేవిధంగా సహాయపడగలరో చర్చించాలి.

**నిర్గమకాండం 15:18–19** వచనాలను పురుషులు 20–21 వచనాలను స్త్రీలు కంఠస్థం చేయాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net